పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# బండారుపల్లిలో భక్తకన్నప్ప కంటి వైద్య శిబిరం

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 19**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం నందు శనివారం నాడు శ్రీకాళహస్తిలోని విద్యాప్రకాశానందగిరి స్వామీజీ వారిచే స్థాపితమైన శుకబ్రహ్మాఆశ్రమం నిర్వహణలోని శ్రీ భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ దొర కుమార్ కోఆర్డినేటర్ గా బండారుపల్లి గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కంటి సమస్యలు చూపించుకుని విజయవంతం చేశారు. గ్రామానికి సంబంధించిన ఎస్ ఎస్ ఎఫ్ సి ఏర్పేడు మండల కన్వీనర్ గుండ్ల కాటయ్య, విహెచ్పి సభ్యులు నాదముని ,లాయర్ మహేశ్వరి,బత్తిరెడ్డి,బత్తి శెట్టి పాల్గొని జయప్రదం చేశారు.



# ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ పై అవగాహన ర్యాలీ

## బ్యాంకుల ద్వారా వీధి వ్యాపారులకు తక్కువ వడ్డీకే రుణాలు







**పలమనేరు జులై 19, పెన్ పవర్**

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ లో భాగంగా ప్రతినెలా 3వ శనివారము పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మున్సిపల్ అధికారులు అవగాహనా కార్యక్రమాలు మరియు ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కమీషనర్ రమణారెడ్డి ఆధ్వర్యములో పురపాలక సంఘ సిబ్బంది మరియు మెప్మా డిపార్టుమెంట్ ప్లాస్టిక్ వినియోగము నిషేదముపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జ్యూట్ బ్యాగుల ఉపయోగాలు వివరిస్తూ మరియు దుకాణదారులకు జ్యూట్ బ్యాగులను విక్రయిస్తూ వచ్చారు.ఈ ర్యాలీ పురపాలక సంఘ కార్యాలయ నుండి గంగమ్మగుడి వీధి,బజారువీధి,జవిలి వీధి మీదుగా మదనపల్లె రోడ్డులోని అంబేద్కర్ విగ్రహము వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పరిధిలోని గడ్డూరు కాలనీ నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. మునిసిపల్ కమీషనర్ అద్వర్యంలో వీధి విక్రయదారుల సమావేశము నిర్వహించి ఆయన మాట్లాడుతూ.. వీధివ్యాపారుల జీవనోపాది రక్షణ, విక్రయాల నియంత్రణా చట్టాలకు అనుగుణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపార నిర్వహణకు పట్టణము నందు జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు.వ్యాపార పెట్టుబడి కోసం బయట అధిక వడ్డీలకు పోకుండా,పిఎమ్ స్వానిధి,శిశుముద్ర ఋణాలను బ్యాంకు నుండి తీసుకోవాలని, అతి తక్కువ ప్రీమియంతో లభిస్తుందని,సాంఘీక రక్షణకోసం ప్రభుత్వము అమలు చేస్తున్న జనశ్రీ భీమాయోజన మరియు సురక్ష భీమాయోజనలో అతి తక్కువ ప్రీమియంతో భీమా తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రత్యేక అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నియోజకవర్గము లోని అన్ని మండలాలు, మునిసిపల్,గ్రామ సచివాలయ సిబ్బందికి జీరోపావర్టీ పి4 సర్వే గురించి అవగాహన కల్పించారు.ఈనెల 15 నుండీ 25వ తేదీ వరకూ జిల్లాలో గ్రామవార్డు సభలను నిర్వహించడం ద్వారా బంగారు కుటుంబాల తుది జాబితాను నవనీకరించి, తిరిగి దృవీకరించాలని ఆదేశించి యున్నారు. అందులో భాగంగా ప్రతి వార్డుల్లో సభలను నిర్వహించి జాబితాలో ఏదేని వ్యత్యాసాలను సరిదిద్దడం మరియు మార్గదర్శకాలు, అర్రత ప్రమాణాల ప్రకారము గృహాలను జోడించడము లేదా తొలగించడము మరియు తేదీ జాబితాను సంబంధిత సచివాలయాల యందు ప్రదర్శించడము వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె అన్నారు.మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,ఎంపీడీఓ లు భాస్కర్,పలమనేరు బాలాజీ,మెప్మా బాబా, ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ అశోక్ కుమార్,ఎస్.ఐ.లోకేష్ రెడ్డి,కౌన్సిలర్లు సుబ్రహ్మణ్యంగౌడ్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు ను కలిసిన ఎమ్మెల్యే డా.పాశిం





**గూడూరు, పెన్ పవర్, జూలై 19**

గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తిరుపతి లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ సమస్యల పరిష్కారం పై తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. అలానే, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని మాతృమూర్తి భౌతికకాయానికి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పూలమాల వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

# జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు



**తిరుమల/పెన్ పవర్/జూలై 19**

తిరుమల శ్రీవారి ఆలయం పక్కన గల పవిత్రమైన స్వామి పుష్కరిణి మరమ్మతు పనులు జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శ్రీవారి సాకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏడాది పుష్కరిణి మరమ్మతులు నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబరు 24 నుండి శ్రీవారి బ్రహ్మాత్సవాలు జరగనున్న నేపథ్యంలో టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో నెల రోజుల ముందుగానే ఈ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకొంటున్నారు. కావున ఈ నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. అదేవిధంగా ఈ నెల రోజుల పాటు భక్తులను పుష్కరిణిలోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది

# నాయుడుపేట ఏ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ను సన్మానించిన జనసేన నేతలు

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 19**

నాయుడుపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన సూళ్లూరుపేట నియోజవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ను పలువురు జనసేన పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు.శనివారం పలువురు జనసేన పార్టీ నాయకులు ఉయ్యాల ప్రవీణ్ ను మర్యాద పూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తీగల చంద్రశేఖర్ , ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లిశెట్టి శ్రీధర్ , కోవూరు నియోజకవర్గం ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి , గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ మోహన్,జిల్లా కార్యదర్శి షేక్ అలియా , నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు తదితరులు ఉయ్యాల ప్రవీణ్ కు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




# రెడ్లపై కక్ష సాధింపు సాధిస్తున్న కూటమి ప్రభుత్వం

### ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి
### ఆర్ సి డి ఎస్ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 19**

కూటమి ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, ఆర్ సి డి ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, రాష్ట్రంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా ఎంచుకొని కూటమి ప్రభుత్వ,పార్టీల నాయకులు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని అన్నారు రెడ్డి సామాజిక వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో దూషిస్తూ చేస్తున్న వికృత చేష్టలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఖండిస్తున్నారు. నిత్యం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఓటమి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందన్నారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి రోజాను నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ విచక్షణ కోల్పోయి,మహిళ అని చూడకుండా రోజా వ్యాంపుకు తక్కువ, హీరోయిన్ కు ఎక్కువ అని సంబోధిస్తూ ప్రసంగించిన వారి కుశంస్కారాన్ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడంతోపాటు ఇళ్ల పై దాడి చేయిస్తున్నారని తెలిపారు. ఏ ఒక్క రెడ్డి నాయకుడు ఉండ కూడదన్నట్టు కూటమి ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వారాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం నేర్పిస్తున్న సంస్కృతిని రాబోయే ప్రభుత్వాలు అనుసరించి తీరుతాయని తెలిపారు.కూటమి ప్రభుత్వ అరాచకాలను,రెడ్డి సామాజిక వర్గాన్ని అణగ ద్రొక్కే ప్రయత్నాలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రతి ఒక్క గ్రామానికి తీసుకెళతామని తెలిపారు.పరుష పదజాలంతో రెడ్డి సామాజిక వర్గ మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోను అమలు చేసి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన ఉండాలన్నారు. రెడ్డి సామాజిక వర్గాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పోరాడుతుందన్నారు.

# ఆగస్టు 13న హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధమహోత్సవం



**గూడూరు, పెన్ పవర్, జూలై,19**

జూలై 26న గూడూరు లో జరిగే హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధమహోత్సవ నిషాన్ జండా కార్యక్రమం జరుగుతుందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను షేక్ రియాజ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సఫర్ నెల ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిషాన్ జండా కార్యక్రమం జరుగుతుందని, గంధమహోత్సవం ఆగస్టు 13 బుధవారం నిర్వహిస్తామని తెలిపారు. భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్ అలీషా, గౌస్ మస్తాన్ ఖాదరి, షానవాజ్, సంధాని భాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఓటింగ్ శాసనసభ తరహాలో ప్రమాణ స్వీకారం

## -శ్రీకాళహస్తి నారాయణ స్కూల్‌లో అద్భుత కార్యక్రమం!




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 19 :**

శ్రీకాళహస్తి పట్టణం నారాయణ స్కూల్ నందు పిల్లలకు పుస్తక పాఠాలను భోదిస్తూనే, మరో ప్రక్క విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలు పెంపోందించే విధంగా 5 వతరగతి నుంచి 9 వతరగతి వరకు చదువుతున్న విద్యార్థుకి అగ్ని హౌస్, నాగ్ హౌస్, పృధ్వి హౌస్ మరియు త్రిషూల్ హౌస్ అనే నాలుగు విభాగాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ అని తరగతి నాయకులను, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్వతంత్రంగా, ప్రత్యక ఎన్నికల వలె, ఓటింగ్ రూపంలో, తమకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకోవడం జరిగినది, అందులో విజేతగా నిలిచిన తరగతి నాయకులను మరియు పాఠశాల నాయకునిని ప్రత్యేకంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మరియు నారాయణ గ్రూప్ తిరుపతి రీజియన్ అజీమ్ శ్రీనివాసులు, ప్రత్యేకంగా "క్యాబినెట్ ఇన్వెస్టిట్యూర్" అను అభినందన సభ ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి అభినందలను తెలియజేసారు.అదేవిధంగా గెలుపొందిన విద్యార్థుల చేత ప్రజా పాలకులు ఏవిధంగా అయితే ప్రమాణ స్వీకారం చేస్తారో, అదే తీరిన పిల్లల దగ్గర కూడ ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఈ సందర్భంగా అజీమ్ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో గొప్పస్థాయికి చేరే మార్గంలో ఈ నాయకత్వపు లక్షణాలు ప్రతి సందర్భంలోనూ విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఆర్ ఐ కిరణ్, కోఆర్డినేటర్ గాయత్రి , సాఫ్ట్ స్కిల్స్ ఆర్ ఎస్ టీ సాయి కుమార్, డియన్ కేదర్, పి ఇ టీ దేశయ్య, ఎస్ ఎస్ టి హర్ష వీణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరుతో కూడుకున్న ఆరాధన అల్లాహ్‌కు ఇష్టం



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 19 :**

కన్నీరు మున్నీరుగా రోదిస్తూ ఆరాధించే ఆరాధన అల్లాహ్ కు ఎంతో ఇష్టమని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మసీజెస్లో ప్రత్యేక ప్రార్ధనల తరువాత ఆయన మాట్లాడుతూ ఇహలోకం మనిషికి శాశ్వతం కాదన్నారు. ఈ లోకం మనిషికి కష్టాలు కన్నీళ్ళకు నిలయం అన్నారు. అల్లాహ్ మనిషిని మట్టితో సృష్టించాడని అప్పుడు 40రోజులలో 39 రోజులు ఎడతెరపి లేని వర్షంతో ఒక్క రోజు మాత్రం లేకుండా చేసాడన్నాడు. అంటే మనిషి జీవితంలో 39శాతం కష్టాలు కన్నీళ్ళు ఒకు శాతం మాత్రం సుఖాలుంటాయని వివరించారు. అలాంటి వారి పట్ల అల్లాహ్ సదా తన కరుణను కురిపిస్తుంటాడని రేహాన్ వివరించారు.

# టూ టౌన్ సిఐ వాహనాల తనిఖీలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,జూలై 19**

శ్రీకాళహస్తిలోని టూ టౌన్ పరిధిలో గల. నంది సర్కిల్ వద్ద సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ వాహనాల తనిఖీల లో ద్విచక్ర, ఆటో వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పత్రాలు తనిఖీలు చేసినారు. సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు. ప్రతి వాహనదారుడు సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని టూ వీలర్ వ్యక్తి హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలియజేశారు.

# చిత్తూరుజిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు పెన్ పవర్ జులై 19**

చిత్తూరు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు.తోపుడు బండ్లవ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు,సూపర్ మార్కెట్లు మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు,క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు.ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు,స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు.అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత,ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం



**తిరుపతి/పెన్ పవర్/జూలై 19 :**

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ఘన స్వాగతం లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, డీఐజీ షిమోషి బాచ్ పాయ్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ , ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశ, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, నగిరి, వెంకటగిరి ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, ఆదీమూలం, నెలవల విజయశ్రీ , పాశం సునీల్ కుమార్, భాను ప్రకాష్, కె. రామకృష్ణ, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్,రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్స్ చైర్మన్ సుగుణమ్మ, తుడ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బి జె పి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు గౌ. ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్య మంత్రి వర్యులకు విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీదారుల నుండి అర్జీలు తీసుకొన్నారు.

# 35 మోడల్ స్కూల్స్ అప్ గ్రేడేషన్ నిర్మాణ పనులు వేగవంతం కావాలి

## కుప్పంలో వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలి -పనుల పురోగతిని సమగ్ర శిక్ష ఏ పి సి సమక్షించాలి

## మోడల్ స్కూల్స్ నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియల్స్ వాడాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు పెన్ పవర్ జులై 20**

కుప్పం నియోజకవర్గం పరిధిలో 35 మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులు ప్రారంభించి 100 రోజులలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ఆదేశించారు.శనివారం, కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు కుప్పం నియోజకవర్గానికి మంజూరైన మోడల్ స్కూల్స్ నిర్మాణ పనుల పురోగతిపై సమగ్రశిక్ష ఏపీసి,స్పెషల్ ఆఫీసర్లు మరియు ఎంఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గం పరిధిలోని 35 ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా అప్గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.నిర్మాణ పనులకు సంబంధించి కుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలలను సమగ్ర శిక్ష ఏపీసి,శాంతిపురం మండలంలోని 8 మరియు గుడిపల్లి మండలానికి సంబంధించి 7 పాఠశాలలను ఏపీఈడబ్ల్యుఐడీసీ మరియు రామకుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలల పనులను పంచాయతీరాజ్ ఎస్ ఈ పర్యవేక్షించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు తరగతి గదులు,ఐదు మంది ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిర్మాణం పనులకు రూ.10.36 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,పనులను ప్రారంభించి 100 రోజుల లోపు పూర్తి చేయాలని



ఆదేశించారు.35 పాఠశాలలకు కలిపి ఆర్ఓ ప్లాంట్, పాఠశాలకు సంబంధించిన తలుపులు,డెస్క్ లు వంటి సామాగ్రి కొనుగోలుకు కడ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసిలు చర్యలు చేపట్టాలని తెలిపారు. మంజూరైన ప్రతి మోడల్ స్కూల్ నిర్మాణం పనులు ప్రారంభించి నిర్దేశ కాలం లోపల పూర్తి చేయాలని, 11 కాంపోనెంట్ సంబంధించి నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. మంజూరైన నిర్మాణ పనుల వివరాలు, పనుల పురోగతి, నిర్మాణాలకు చేసిన ఖర్చుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని సమగ్ర శిక్ష ఏపీసీని ఆదేశించారు.మండలాలలో నిర్మాణాలు చేపట్టిన మోడల్ స్కూల్స్ ను ఆయా మండలాల ఎంఈఓ లు పరిశీలించి పనులను వేగవంతం చేయాలని నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్స్ కొనడానికి టెండర్స్ పిలవాలని తెలిపారు.నిర్మాణం పనుల్లో ప్రతి 25 శాతం పనులు పూర్తయిన వెంటనే పనులకు సంబంధించి ఎంబుక్కులను తయారుచేసి సమగ్ర శిక్ష ఏపీసీకి పంపాలని సూచించారు.అప్లోడ్ అయిన ప్రతి బిల్లుకు నగదు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడా పిడి వికాస్ మర్మిత్,డీఈఓ వరలక్ష్మి, పిఓ ఎస్ఎస్ఏ మద్దిపట్ల వెంకటరమణ, ఈఈఎస్ఎస్ఏ మధుసూదన్ రావు,ఏపీ ఈడబ్ల్యుఐడీసీ మరియు పిఆర్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ విభాగాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలింపుతో బోరు బావుల్లో అడుగంటుతున్న జలాలు





**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 19**


ఉచిత ఇసుక ముసుగులో దళారులకు ఇసుక సంపద వ్యాపారంగా మారి, కాసుల కురిపిస్తోంది. పెళ్లకూరు మండలంలోని పుష్కలంగా ఇసుక నిల్వలు ఉన్న స్వర్ణముఖి నది నేడు అక్రమ వ్యాపారులకు ప్రధాన కేంద్రంగా మారింది. పెళ్లకూరు మండలంలోని పలు గ్రామాల అన్నదాతలు నది పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన బోరు బావులు నీరు రాక మోరా ఇస్తున్నాయి. కట్టడ నిర్మాణాలకు బదులు ఇసుకను కర్మాగార కట్టడాలకు తరలించి లాభ పడుతున్నారు. శనివారం మండల పరిధిలోని పాలచూరు, దిరసమాల, కప్పగుంట కండ్రిగ గ్రామాల సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఆ గ్రామస్తులు అడ్డుకున్నారు. రహదారిలో కంచి వేసి ఇసుక రవాణాను అడ్డుకున్నారు. బోరు బావుల పరిసరాల్లో వందల టన్నులు ఇసుకను తొలగించడంతో వ్యవసాయానికి నీరందించే బోరు బావుల్లో సజావుగా నీరు రావడం లేదు. ఈ పరిస్థితిలో వేసిన వారిపైర్లు పంట దిగుబడి తగ్గిపోతుంది. గత ప్రభుత్వంలో ఆయా గ్రామాల పరిసరాల్లో ఇసుకను తరలించకూడదని హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ ను తెచ్చుకున్న,ఉల్లంగించి అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నారు. కట్టడి చేయాలని అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ ఇసుక వ్యాపారాన్ని అధికారులు చొరవ చూపడం లేదని రైతులు వాపోతున్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఉచిత ఇసుక ముసుగులో సాగుతున్న అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలని ఆయా గ్రామాల రైతులు మొర పెడుతున్నారు.

# అక్రమ సొమ్ముతో ఆధిపత్య పోరు కావలి పట్టణంలో “ఎస్“ రాజకీయ బల నిరూపణ

## కావలి నియోజకవర్గం ప్రజలు ఈ విషయంపై జోరుగా చర్చ

**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి పట్టణములు గత వైసిపి పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఐదు సంవత్సరాలు కావలి పట్టణము కావలి నియోజకవర్గం తనకున్న అధికార బలంతో అనేకమైన అకృత్యాలకు పాల్పడుతూ, నిత్యము అక్రమాలు, అన్యాయాలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లారు. తెలుగుదేశం పార్టీ నాయకుల ను టార్గెట్ చేస్తూ అనేక మందిని మానసికంగా హింసించడం సెటిల్మెంట్లతో కావలి పట్టణాన్ని భయభ్రాంతులకు గురిచేసిన ఆ నాయకుడు మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరల అధికార పార్టీ అండదండలతో తను నిత్యము అనేకమైన అకృత్యాలకు పాల్పడుతుండడం గతంలో చేసిన నిర్వాహకమే మరల యధా తొందరగా చేస్తూ ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ఆ కార్యక్రమంలో తన బల నిరూపణకు శవ రాజకీయాలు నిర్వహించినట్లు కావలి పట్టణంలోని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఇది ఏమిటి ఇంత అవసరం ఎందుకు... అని ప్రతి ఒక్కరి నోట్లో నుంచి వచ్చే మాట ఇది...



అంతేకాకుండా ఇంకొందరు అక్రమంగా కావలి లో వందల కోట్లు సంపాదించినారు. ఏమవుతుదిలే అనే విధంగా ప్రజలు ఎవరికి వారు తమలో చర్చించుకోవడం విశేషం. ఎక్కడ ఒకరిద్దరు గురుకుడి మాట్లాడుకున్నా కావలి లో ఇదే చర్చ కొనసాగుతుంది. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో శవాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ బలం నిరూపణ చేయడం... ఎందుకో ఎవరికోసమో మరల అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఇంకా ఎంతమంది జీవితాలతో తను ఆడుకోవడం ప్రజలకు మిలియన్ డాలర్ ప్రశ్నగా... ఉన్నది. ఏదిఏమైనాప్పటికీ ప్రజలు ఒకటే ఎంతోమంది జీవితాలను ఫణంగా పెట్టి తను ఎదిగినస్థితి ఊరికే పోదు వారి ఉసురుపోదని ఉరికే పోదని కొంతమంది శాపనార్థాలు పెట్టడం కూడా జరిగింది. తనకు అడ్డు వచ్చిన వారిని ఎవరినైనా సరే తన నోటితో అనేకమైన బూతులతో బెదిరించడం కూడా సహజమే.

# కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు

**కావలి పెన్ పవర్ జూలై 19**

కావలి పట్టణంలో శనివారం సబ్ జైల్లో ఐ. సాయిప్రసాద్ న్యాయవాది ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల న్యాయ సేవాధికా సమస్త చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. గీతావాణి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, తెలిసో తెలియక ప్రతి మనిషి తప్పు చేస్తాడని రిమాండ్ కు వచ్చిన తర్వాత మార్పు రావాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన కలిగి సమాజంలో గర్వంగా నడుచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి విక్రమసినా, పిఎల్వి అశోక్, జెల్ సూపర్నెంట్ చిన్న సుబ్బయ్య, లోకల్ సిబ్బంది జెల్ సిబ్బంది రిమాండ్ ఖైదీలు పాల్గొన్నారు.



# మదర్ థెరిసా ఎమ్.సి.ఏ కళాశాల నందు గ్రాడ్యుయేషన్ డే





**పలమనేరు పెన్ పవర్ జులై 19**

గంగవరం మండలం లోని మదర్ థెరిసా ఎమ్.సి.ఎ కళాశాలలో 2023-25 సంవత్సరం విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరుపు కున్నారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు తెలిపారు.విద్యార్థులు తమ రెండు సంవత్సరాల ఎమ్.సి.ఎ కోర్సు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఉత్సవాలను జరిపారని, ఈ కార్యక్రమముతో కోర్సుపూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లు మరియు మొమెంటోలను బహుకరించారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ప్రసంగించిన వక్తలు విద్యార్థుల భవిష్యత్ కార్యక్రమాలను గూర్చి తగిన సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలలో కళాశాల తమ కందించిన శిక్షణా కార్యక్రమాల వలన 115మంది విద్యార్థులలో సుమారు 105మంది ఉద్యోగాలు పొందారని కళాశాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో కళాశాల కరెస్పాన్డెంట్ రవీంద్రబాబుతో పాటు చైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి,డాక్టర్ రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ ప్రభాకర్ నాయుడు, హెచ్.ఓ.డి.మురళి మోహన్, అధ్యాపకులు, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు సామాజిక వేత్త మాలకొండ రెడ్డి



**కావలి, పెన్ పవర్ జులై 19**

కావలి పట్టణంలో పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే కార్యక్రమంలో భాగంగా సమాజంలో విరివిగా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని లోకదాల సభ్యులు మాలకొండ రెడ్డి తెలిపారు. స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలో వెంగళరావు నగర్ గిరిజన బాలుడు గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నియంత్రించి గుడ్డ సంచులను అలాగే శుభకార్యాలలో దోనెలు, విస్కర్లు, అరిటాకులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జైపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిసర పరిశుభ్రత శుభ్రంగా ఉంచుకొని పాఠశాలలో ఎదగాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందర స్వర్ణాంధ్ర పై అవగాహన పెంచుకొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవాలనివ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటించాలని విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ మొక్కలు నాటారు.

# నాయుడుపేట ఏ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌ను సన్మానించిన పెళ్ళకూరు మండల సీనియర్ నాయకుడు తాళ్ళ రెడ్డిశ్రీనివాస్

ఏఎంసీ చైర్మన్ పదవిని పొందడం చాలా సంతోషంగా ఉంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. జనసేన పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 19**

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నామినేటెడ్ ఏఎంసీ చైర్మన్ పదవుల విషయంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ని ఎన్నుకోవడంలో జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చాలా కీలక పాత్ర పోషించారని అన్నారు. జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎంతో బాధ్యత పరంగా నాకు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ పదవును అప్పజెప్పడంతో చాలా సంతోషంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వంలో భాగంగా తిరుపతి జిల్లా నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ పదవిని జనసేన పార్టీకి కేటాయించడంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, సులూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ కి, కూటమి పార్టీల నాయకులకు జనసేన పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.అలాగే వెన్ను భుజం లాంటి రైతులకు అందుబాటులో ఉండి వారి యొక్క అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు.అంతేకాకుండా జనసేన పార్టీ ఆవిర్భావ%ళి% నుంచి సులూరుపేట నియోజకవర్గంలో ఉన్న జనసేన సైనికులు నా వెంట నడిచిన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నానని అన్నారు..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు, గిండీ సతీష్, బాలు శెట్టి, మండల జనసేన అధ్యక్షుడు మల్లం విజయ్ కుంపటి శ్రీను, మున్నా,తదితరులు పాల్గొన్నారు.

# పి4 మెంటర్ల సమావేశంలో ముఖ్యమంత్రిని కలిసిన శ్రీసిటీ చైర్మన్, ఎండీ- రాష్ట్ర అభివృద్ధి అజెండాకు మద్దతు ప్రకటన



**శ్రీసిటీ/పెన్ పవర్/జూలై 19**

రాష్ట్ర అభివృద్ధి ఎజెండాలో భాగంగా, రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి రూపొందించబడిన పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమంపై చర్చించేందుకు పరిశ్రమ మరియు వ్యాపార రంగాల ప్రముఖులతో శుక్రవారం ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు నిర్వహించిన విందు సమావేశంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం, శ్రీనిరాజు, డాక్టర్ సన్నారెడ్డితో పాటు శ్రీసిటీ పరిశ్రమల తరపు ప్రాతినిధ్యం వహిస్తూ తైజో ఇవామి (ఎండి, ఐఎంఒపి), యుచి టోమిటా (ప్లాంట్ హెడ్, ఐసాన్ ఆటో పార్ట్స్) ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు. ఆయనతో పలు అంశాలపై చర్చలతో పాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన %ఆ%4 కార్యక్రమానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వారు ప్రకటించారు. సమావేశానికి ముందు, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులతో డాక్టర్ సన్నారెడ్డి వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా లతో సమావేశమై, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరించారు. శ్రీసిటీని సందర్శించి, అభివృద్ధిని నేరుగా వీక్షించాలని వారిని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన అధికారులు, శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలాపాలు తెలుసుకునేందుకు ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. రాష్ట్ర రాజధానిలో తమ పర్యటనపై డాక్టర్ సన్నారెడ్డి స్పందిస్తూ, ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చలు తమకు ఎంతో విలువైనదంటూ వ్యాఖ్యానించారు. పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి సృష్టి దిశగా తమ ముమ్మర ప్రయత్నాలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

# అమ్మన్ ట్రై స్పాంజి ఉక్కు పరిశ్రమ రోడ్డు పునరుద్ధరణ

## కె.ఆర్ ట్రస్ట్ చొరవతో సమస్యకు పరిష్కారం






**పెళ్లకూరు,పెన్ పవర్, జూలై 19**

తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న శిరసనంబేడు అమ్మన్ ట్రై స్పాంజీ ఉక్కు పరిశ్రమ వాహన రాకపోకలకు గత నెల రోజులకు పైగా అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. వాహనాలు వెళ్లే రోడ్డు మార్గంలో తెలుగుదేశం నాయకుడు వేలూరు మురళి రెడ్డి కి సంబంధించిన పట్టా భూమి ఉండడంతో గత నెల రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి కంపెనీ వాహన ల రాకపోకలకు అంతరాయం కలిగించడంతో కంపెనీ యాజమాన్యం సమస్యలు ఎదుర్కొని, ప్రత్యామ్నాయ మార్గంలో అనేక సమస్యలతో ఉత్పత్తి అయిన సరుకును పలుమార్గాల్లో తరలించడం జరిగింది. కంపెనీ యాజమాన్యం, భూమి హక్కుదారుడు మురళి రెడ్డి మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఆ సమస్య నెల రోజులకు పైగా పరిష్కారం కాక నిలిచిపోయింది. అయితే స్థానిక పంచాయతీలోని కర్మాగారం ఉండడం, స్థానికంగా ఎందరో ఆ కంపెనీలో ఉద్యోగాలు చేస్తుండడంతో మానవత్వంతో ఆలోచించారు. కంపెనీ యాజమాన్యం ఎదుర్కొంటున్న వాహనాల రాకపోకల సమస్యలను పరిగణలోకి తీసుకొని, మరోవైపు కంపెనీలో పనిచేస్తున్న స్థానికులు దృష్టిలో పెట్టుకుని కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కళ్యాణ్ రెడ్డి ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారానికి కృషి చేశారు. శనివారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తాత్కాలికంగా తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం ఏర్పాటు చేశారు. ఈ సమస్య తాత్కాలిక పరిష్కారమేనని తెలియజేశారు. ఏదేమైనా ఆయన తీసుకున్న నిర్ణయం కంపెనీ వాహనాల రాకపోకలకు సుగమనం ఏర్పడింది. ఈ సమస్య తీరడంతో కంపెనీ యాజమాన్యం కూడా కళ్యాణ్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించారు.

# అల్లినగరంలో పీర్ల గుండం వద్ద జియారత్ ఫాతెహాలు

## పీర్ల పండుగ ముగిసిన మూడవ రోజు నిర్వహించిన ఫాతెహాలు నిర్వహించిన ముజావర్లు

## కుల మతాలకు అతీతంగా తరలివచ్చి అగ్ని గుండానికి ఫాతెహాలు సమర్పించిన భక్తులు



**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని పీర్ల చావిడి ఎదురుగా గల అగ్నిగుండం వద్ద శనివారం ముజావర్లు జియారత్ ఫాతెహాలు నిర్వహించగా, ఆ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా భక్తులు పాల్గొన్నారు. అల్లినగరం గ్రామంలో ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు చిన్న సరిగేసు, పగలు సరిగేసు, పెద్ద సరిగేసులు నిర్వహించారు. 17వ తేదీ స్నానానికి తరలించే వేడుకలను (షహదత్) అత్యంత వైభవంగా, ఆనంద ఉత్సవాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ,ఆ వేడుకను తిలకించేందుకు పరిసర పంచాయతీలలోని గ్రామాల నుంచి, వైయస్సార్ కడప జిల్లా లోని పలు గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. కాగా షహదత్ కార్యక్రమంతో మొహరం వేడుకలు ముగిసిన మూడవ రోజు పీర్ల చావిడిలో, అగ్నిగుండం వద్ద జియారత్ ఫాతిహాలు నిర్వహిస్తారు. శనివారం అల్లినగరం గ్రామంలోని పీర్ల చావిడి అగ్నిగుండం వద్ద నిర్వహించిన జియారత్ ఫాతెహాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కులమతాలకు అతీతంగా నైవేద్యంతో తరలివచ్చి అగ్నిగుండానికి పూజలు చేసి సమర్పించారు. ఆ కార్యక్రమంలో ఈ ఏడాది మొహరం వేడుకల నిర్వహణకు ముజావర్లుగా వ్యవహరించిన ఆ గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ అబ్దుల్ సత్తార్ ,చాంద్ భాషా ,అబ్దుల్ సుభాన్, అల్లా మాలిక్,మజీద్, నాయబ్ రసూల్, రహమతుల్లా, గఫూర్, అలీ అహ్మద్,మెకానిక్ రసూల్, జిలాని, ఖయ్యూం భాష, రసూల్ తో పాటు పలువురు ముస్లిమేతర భక్తులు పాల్గొన్నారు.ఫాతెహాల కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు నిరాటంకంగా సాగింది. మొహరం వేడుకల తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులు జియారత్ ఫాతెహాల అనంతరం తిరుగు ప్రయాణం ప్రారంభించారు.

# బస్టాండ్‌లోని క్యాంటీన్‌లో అధిక ధరలు

## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారీయా









**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 19**

మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో కలెక్టర్ డాక్టర్ తమీమ్ అన్సారీయా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.బస్టాండ్ మరుగుదొడ్లు, పరిసరాలలో అపరిశుభ్రత గా ఉండడం, ప్రయాణికులకు సరైన సౌకర్యాలు లేకపోవడం చూసి కలెక్టర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా క్యాంటీన్లలో అధిక ధరలు వసూలు చేస్తున్న విషయాన్ని గమనించి, క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించడం లేదని, అధికారుల నిర్లక్ష్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా నియమ నిబంధన పాటించేల తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జిసిడిఓ సమాగ్రా శిక్ష ప్రకాశం డిటి కె.హేమలత దొనకొండలో పర్యటన





**దొనకొండ జులై 19 పెన్ పవర్**

మండల కేంద్రంలో జి సి డి ఓ సమాగ్రా శిక్ష ప్రకాశం డిటి కె హేమలత జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గల టైప్ 4 కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినులకు గల సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేయడం జరిగినది. త్వరలోనే విద్యార్థినులకు మిగిలిన సౌకర్యాలను ఏర్పాటుకు కృషి చేస్తామని తెల్పారు. జిల్లాలో మొదటగా ఈ వసతి గృహం ప్రారంభించి నందుకు సంతోషం కలిగించిందని చెప్పారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసర వాతావరణం పరిశుభ్రము గా ఉంచుకోవాలని సూచించారు.

# ప్రజలపై విద్యుత్తు భారం

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి -సిపిఎం డిమాండ్



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 19**

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు అన్నారు. మార్కాపురం మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులో ప్రజలు వాడిన విద్యుత్ కన్నా అదనపు చార్జీలు భారం భారీగా ప్రజల నుండి వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ మీటర్లలో లో భారీగా మార్పులు రాబోతున్నాయని పిక్ అవర్ పేరుతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న సమయంలో అధిక బిల్లు వసూలుకు సిద్ధమవుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు బిగింపుకు ఆదాని కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారని, సుమారుగా 25 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం పడుతుందని ఈ భారాన్ని ప్రజల నుంచి వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని, అదాని కంపెనీ లాభం కోసం ఇటువంటి చర్యలకు పూనుకోవడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రాలలో ప్రతి ఇంటికి అదాని మీటరు బిగించాలని మోడీ ప్రభుత్వం హుకుం జారీ చేస్తే రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకం పెట్టి స్మార్ట్ మీటర్లు బిగించడానికి అంగీకరించిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, పగలగొట్టండని పిలుపునిచ్చి అధికారంలో వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వడం మోసపూరితమని అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రజలపై విద్యుత్ బారాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఏడుకొండలు జి రాజశేఖర్ రెడ్డి, వై పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు లేని సమాజం కోసం కలసికట్టుగా కృషిచేద్దాం

## ప్లాస్టిక్ నిషేధంపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహణ.

## బస్టాండ్ కూడలిలో ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహణ.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని దుకానదారులకు అవగాహన.









**గుడ్లూరు, పెన్ పవర్, జులై 19**

ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి అనేక నష్టాలు కలుగుతాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు లేని సమాజం కోసం కలసికట్టుగా కృషిచేసి, ప్రకృతిని రక్షించుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని సీఐ జీ.మంగారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పెట్టుకొని, ప్రతినెల ఏదో ఒక థీమ్ తో ముందుకు పోతుండగా, ఈ నెల 'ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం' అను థీమ్ కు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కేంద్రమైన గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ కూడలి వరకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ,; ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను తెలియజేస్తూ భారీ ర్యాలీ ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొనసాగింది. ముఖ్యంగా దుకానదారులకు ప్లాస్టిక్ వల్ల అనర్థాలను తెలుపుతూ, దుకాణాలలో ప్లాస్టిక్ వినియోగించవద్దని సూచించారు. అనంతరం ర్యాలీ బస్టాండ్ కూడలికి చేరుకొగా మానవహారంగా ఏర్పడ్డారు. గుడ్లూరు సర్కిల్ సీఐ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. సీఐ జీ.మంగారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైకిల్ చేయలేని ప్లాస్టిక్‌లను నివారించడం, ప్లాస్టిక్‌కు బదులుగా వీటి స్థానంలో రీసైకిల్ చేయగల ఇతర పదార్థాలను ఉపయోగించడం వంటి చర్యలు తీసుకోవచ్చునన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని,;ఇది భూమిని, నీటిని కలుషితం చేస్తుందని, మానవ ఆరోగ్యంపై ఇది తీవ్ర ప్రతాపాన్ని చూపుతుందని, పర్యావరణానికి విఘాతం కలిగి మున్ముందు తరాల భవిష్యత్ కు సవాలుగా మారుతుందని అన్నారు. ఇప్పటికే దీని ప్రభావం ప్రస్తుతం కనిపిస్తున్నదని అన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ సముద్రంలోకి చేరితే, జలచరాలు వాటిని తిని చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ లోని రసాయనాలు ఆహారం, నీరు, మరియు చర్మం ద్వారా మన శరీరంలోకి ప్రవేశించి, అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చునన్నారు. ప్లాస్టిక్ అనే పదం ఎంతో చిన్నది అయినప్పటికీ, ఇది ప్రపంచ మనుగడకు సవాలును విసురుతున్నదని అన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తి మరియు పారవేయడం గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేస్తుందని, ఇది వాతావరణ మార్పులకు కారణమవుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీ వ్యవస్థలో పేరుకుపోయి, మురుగునీటి ప్రవాహానికి అంతరాయం కలిగిస్తాయని, ఇది అపరిశుభ్రతకు దారితీస్తుందన్నారు.;ఇవి కేన్సరును కలుగ చేసే పదార్థాలని కలిగి ఉంటాయని, ప్లాస్టిక్ నిషేధం కొనసాగించకుంటే, భవిష్యత్ లో అది మనకు మరెన్నో సవాళ్ళను విసిరేందుకు సిద్ధంగా ఉన్నదని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు లేని రేపటి సమాజం కోసం, ఈరోజే మార్పు తెచ్చుకుందాం అని ఎంపీడీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.వెంకట్రావు, ఎంఈఓ గోవర్ధన్,; ప్రధానోపాధ్యాయులు రాం మోహనరావు, ఎం.ఏ.ఓ రవికుమార్, ఏపీఎం చినబాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది, హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధిహామీ కూలీలు, అంగన్వాడీలు, డ్వాక్రా సంఘాల మహిళలు, వీఓఏలు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వం అన్ని విధాల అందరికీ అవసరం

### బిజెపి నాయకురాలు విజయలక్ష్మి స్పష్టం





**పొదిలి, పెన్ పవర్, జులై 19**

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం భారతదేశానికి అన్ని విధాల అవసరమని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం నాడు భారతీయ జనతా పార్టీ పొదిలిలో కార్యక్రమాన్ని చేపట్టింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయలక్ష్మి పట్టణంలోని చిన్న బస్టాండ్ ప్రాంతంలో వివిధ వర్గాలను కలసి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు వాటికి సంబంధించిన కరపత్రాలను కూడా అందజేశారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్ల భారతదేశం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచ పటంలో చోటు చేసుకుంటున్నాయని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోర్నాల రమణారెడ్డి, యుద్ధం మహేష్, సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి ఆర్టీసీ డిపోను అందరూ ఆదరించాలి

### పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు



**పొదిలి, పెన్ పవర్, జులై 19**

పొదిలి ఆర్టీసీ డిపోను అందరూ ఆదరించాలని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు కోరారు ఈ మేరకు ఆయన శనివారం నాడు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రజలకు, ప్రయాణికులకు రవాణా పరంగా సౌకర్య వంతంగా ఉండే విధంగా రూట్లలో బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు అలాగే తమ డిపో పరిధిలోని ప్రాంతాల్లో ప్రమాణపరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎం శంకరరావు చెప్పారు ప్రయాణికులకు రవాణా పరంగా అవసరమైన ఏర్పాట్లు చేసే కృషిలో భాగంగా సోమవారం నుండి తమ డిపో నుండి గుంటూరుకు ప్రతిరోజు 8 బస్సులను ప్రవేశపెడుతున్నట్లు డిఎం శంకరరావు చెప్పారు ఉదయం ఐదు గంటల నుండి ఆయా బస్సులు డిపో నుండి ప్రతి గంటకు లేదా ఒకటిన్నర గంట కు బయలుదేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు అందువల్ల ప్రజలు, ప్రయాణికులు రవాణా పరంగా తమ డిపోను ఆదరించడం ద్వారా సంస్థను అభివృద్ధికి తోడ్పడాలని డిపో మేనేజర్ శంకరరావు కోరారు.

# యుటిఎఫ్ ఆడహక్ జిల్లా కార్యదర్శిగా వి సాంబశివరావు

### అభినందనలు తెలిపిన యన్ వెంకట్రామయ్య, షేక్ పాదుషా

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 19**

మండల కేంద్రంలోని శీలంవారిపల్లి కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పిజిటి, కెమిస్ట్రీ ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న వి సాంబశివరావును ఇటీవల యుటిఎఫ్ జిల్లా ఆడహక్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భముగా సిఎస్పురం మండల యుటిఎఫ్ అధ్యక్షలు ఎన్ వెంకటరామయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ, సేవా మనోభావాంతో పనిచేసే సాంబశివరావుకు ఈ పదవికి ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు విద్యారంగాన్ని, యుటిఎఫ్ శాఖ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



# దొనకొండ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి వలసలు నివారించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్.




**దొనకొండ జులై 19 పెన్ పవర్**

దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వివిపురంలో శనివారం వ్యవసాయ కార్మికుల సమావేశం కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ ప్రాంతం రాష్ట్ర రాజధానిగా మారుతుందని, తద్వారా తమ బ్రతుకుల్లో వెనుకబాటు పోయి, అభివృద్ధి సాధిస్తామని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. పాలకులు దాన్ని వదిలేసి పారిశ్రామిక కారిడార్ నిర్మించి వలసలనివారిస్తాం, వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు చూపారని అన్నారు. దశాబ్దంన్నర గడిచినా పారిశ్రామిక అభివృద్ధి ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. అనేక దేశాల వాళ్లు రావడం, భూములు చూసి పోవడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదని అన్నారు. వెనకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం, అన్నంత ముందుకు నడిపిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీటిమూటలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వర్షాధారం మీదనే వ్యవసాయ పనులు ఉంటాయని, వాటిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు తగిన పనులు లేక నిత్యం వలసలు పోవాల్సిన పరిస్థితిలో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. వలసల నివారణ, పేదరిక నిర్మూలన లక్ష్యంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని దొనకొండ ప్రాంతంలో ఏడాదికి 200 రోజులకు పనులు పెంచి, కనీస వేతనం 600 ఇవ్వడం ద్వారా వలసలు నివారించవచ్చని, ఈ ప్రాంత వెనుకబాటు నుండి ప్రజలను ముందుకు తీసుకురావచ్చు అని అన్నారు. వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఈ ప్రాంతంలో ఉన్నాయని సాగుకి యోగ్యమైన భూములను భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టాన్ని పరిరక్షించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతున్నాయని వాటిని అడ్డుకోవాలని, వాహనాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులన్నీ పేదలకు అందించాలని కోరారు. ఆగస్టు 12, 13 తేదీలలో కనిగిరిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు ఈ ప్రాంతం నుంచి ప్రజల తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య వైద్య సంస్థల నిర్మాణం జరగాలని కోరారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశల కొండ వెలుగొండ ప్రాజెక్టును గత 30 ఏళ్లుగా పాలకులు అదిగో ఇదిగో అని ఊరిస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి 4 వేల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఈ ప్రాంతంలో పర్యటించి ప్రకటించారని గుర్తు చేశారు. దానికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోగా, ఏడాదిక 300 కోట్లతోటి ఎంత కాలానికి ప్రాజెక్టు పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం రెండు వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని, ఈ ప్రాంత ప్రజల త్రాగు, సాగునీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ వెంటనే అమలులోకి తేవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం దొనకొండ మండల అధ్యక్షుడుగా కొండ చిన్న మునలయ్య, కార్యదర్శిగా కుందుర్తి చిన్న నరసింహులు మరియు రాయని చెన్నయ్య, ముసుగు నాగమణి, బెల్లం దుర్గ తదితరులతో కమిటీ ఏర్పడింది.

# సి నాగులవరం పాఠశాలలో క్లస్టర్ సమావేశం

### హ్యాండ్ బుక్స్ అందజేసిన ఎంఈఓ జె ప్రసాద్ రావు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 19**

మండలంలోని చింతపూడి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశం నిర్వహించారు సమావేశమునకు మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు పాల్గొని 1 నుండి 5 వ తరగతులు బోధించే ఉపాధ్యాయులకు 18 హ్యాండ్ బుక్స్, 1,2 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు 3 హ్యాండ్ బుక్స్,3,4,5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు 4 చొప్పున హ్యాండ్ బుక్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థినీ విద్యార్థులను 6 వ తరగతులలో చేరే విధంగా చూడాలన్నారు విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించేలాగా కృషి చేయాలని కోరారు హ్యాండ్ బుక్స్ లో పాఠ్యచరణ, బోధన విధానాలు, మూల్యాంకన సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా చూడాలని, విద్యార్థినీ విద్యార్థుల హాజరును 10 గంటల లోపు పూర్తిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్, పెద్దరాజుపాలెం ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు, సెక్రటరీ జి శ్రీనివాసులు, ఆర్పి లు షేక్ పాదుషా, సి హెచ్ చంద్రశేఖర్ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన..కదిరి పార్థసారథి





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 19**

కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల ప్రాంగణంలో కదిరి బాబురావు విద్యాసంస్థలు మరియు కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఇరగని చలపతి రావు సహకారంతో నూతనంగా సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.శనివారం విగ్రహ ఏర్పాటుకు కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ -కరస్పాండెంట్ కదిరి పార్థసారథి భూమిపూజ చేశారు.పార్థసారథి మాట్లాడుతూ త్వరలో సరికొత్త రూపురేఖలు దిద్దుకున్న దివ్యమైన సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఇరగని చలపతిరావు, స్కూల్ ఛైర్మెన్ మూరం మస్తాన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి యం. కాశిరెడ్డి, ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, పట్నం తిరుపతయ్య,నిమ్మల శ్రీనివాసులు,నున్నా నారాయణ, ఇరగని మాధవ రావు, కత్తులపల్లి వెంకటాద్రి,సుంకరి అంజనాద్రి, ప్రధానోపాధ్యాయులు బోడే ప్రసాద్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చదువుకు వితరణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జులై 19**

సంతనూతలపాడుకి చెందిన షేక్ అబ్దుల్ గఫూర్ అనే బాలుడి తలిదండ్రులు అనారోగ్యంతో చనిపోయయారు. ఈ బాబు కుటుంబ పోషణ భారం స్కూల్ ఫీజు వృద్ధురాలు అయినటువంటి షేక్ మహబూబ్ బీ కి కష్టంగా మారింది. వారి కష్టం తెలుసుకున్న సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సయ్యద్ షహనాజ్ ప్రవాస భారతీయుడు రాజు గోపాల్ సహకారంతో ఆ విద్యార్థి ఫీజు 16,000 రూపాయలు స్కూల్ కి వెళ్లి మండవ మురళి కృష్ణ చెల్లించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ ఎస్కే సర్దార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

